ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
శనివారం | 11 మే, 2024 | పేజీలు : 07

## ద ఎపిక్ న్యూ స్విఫ్ట్ ప్రారంభించిన రాష్ట్ర మంత్రి

**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్‌లోని ఆదర్శ ఆటోమోటివ్ ప్రైవేట్ లిమిటెడ్ మారుతి ఎరీనా షోరూంలో నూతన మార్పులతో వచ్చిన నాల్గవ జనరేషన్ ద ఎపిక్ న్యూ స్విఫ్ట్‌ను తెలంగాణ రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం విడుదల చేశారు. ఆదర్శ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బూరుగు సత్య నారాయణ గౌడ్ స్విఫ్ట్ గురించి వివరించారు. దీనిలో కొత్తగా జెడ్ సిరీస్ ఇంజన్ ఎక్కువ మైలేజీతో పరిచయం చేశారు. దీని మైలేజ మ్యాన్యువల్‌లో లీటరుకు 24.80 కిలోమీటర్లు, ఆటోమె టిక్ ట్రాన్స్‌మిషన్‌లో లీటరుకు 25.75 కిలోమీటర్లు ఉందని తెలి పారు. ఆరు ఎయిర్ బ్యాగ్స్ స్టాండర్డ్ ఫీచర్‌గా, కొత్త తొమ్మిది అంచుల టచ్ స్క్రీన్, వైర్‌లెస్ చార్జర్, ఎల్ఈడి ఫోగ్ లాంప్స్, రెర్ ఎసి వెంట్స్, ఆల్ మూడు పాయింట్ సీట్ బెల్ట్ రిమైండర్, సుజుకి కనెక్ట్ ఉన్నాయని తెలిపారు.



### పోలింగ్ ఏర్పాట్లపై
# జిల్లాల కలెక్టర్లు,అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు.శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ పార్లమెంట్ ఎన్నికల నిర్వ హణ,పోలింగ్ ఏర్పాట్లు పై జిల్లాల కలెక్టర్లు,అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.ఎన్నికల నోడల్ అధికారులు అత్యంత అప్ర మత్తంగా వ్యవహరించాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,డీఆర్వో భుజంగ్ రావ్,ఆర్.డి.ఓ రత్నాకళ్యాణి,డీఈవో రవీందర్ రెడ్డి,డీఆర్డీఓ విజయ లక్ష్మి,డీపీఆర్వో విష్ణు వర్ధన్,డీపీవో శ్రీనివాస్,ఇతర జిల్లా నోడల్ అధి కారులు,సిబ్బందిపాల్గొన్నారు.







### ఈవీఎం స్ట్రాంగ్ రూంల వద్ద నిరంతరం పటిష్ఠ నిఘా ఉంచాలి: జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

ఈవీఎం స్ట్రాంగ్ రూంల వద్ద నిరంతరం పటిష్ఠ నిఘా ఉంచాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు.శుక్రవారం వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గల ఈవీఎం స్ట్రాంగ్ రూం తలుపులు తెరిచి,ఖానాపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎంలను కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాంలోకి పోలీసు బందోబస్తు నడుమ తర లించారు.అనంతరం వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ఈవీఎం గోదాంకు సీల్ వేశారు.ఈవీఎం స్ట్రాంగ్ రూంల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది ప్రతిక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్,ఎన్ని కల పర్యవేక్షకులు శ్రీనివాస్,వివిధ రాజకీయ పార్టీల నాయకులు శ్రావణ్ రెడ్డి,రవికుమార్,గంగ్రత్ రమేష్,సిరికొండ రమేష్,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### వేసవి దృష్ట్యా పోలింగ్ కేంద్రాలలో
# పూర్తి స్థాయి సౌకర్యాలు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్...**

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** వేసవి ఉష్ణో గ్రతల దృష్ట్యా లోక్‌సభ ఎన్నికలలో భాగంగా ఈ నెల 13న జరిగే పోలింగ్ కార్యక్రమం కొరకు మంచిర్యాల జిల్లాలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఉష్ణోగ్రత అధికంగా ఉండే ప్రాంతా లలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో నీడ కొరకు టెంట్లు, కుర్చీలు, సూర్యరశ్మి నుండి కాపాడేందుకు గ్రీన్ మ్యాట్ ఇతరాత్రా సదుపాయాలు కల్పించడంతో పాటు తాగు నీరు అందుబాటులో ఉంచాలని, పోలింగ్ కేంద్రాలలో వెంటిలేషన్ సక్రమంగా ఉండేలా చూడాలని, ఫ్యాన్లు ఏర్పాటు చేయడంతో పాటు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, వయోవృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సహా యకులను ఏర్పాటు చేయాలని తెలిపారు. వివిధ పద్ధతులలో విస్తృత ప్రచారం నిర్వ హించి ప్రజలకు అవగాహన కల్పించాలని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డిస్ట్రి బ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలతో పాటు పోలింగ్ కేంద్రాల వద్ద ఓ.ఆర్.ఎస్. అవసర మైన మందులతో సిబ్బందిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్వయం సహాయక సంఘాల సభ్యులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వడ దెబ్బ బాధితులు పాటించాల్సిన చర్యలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు.




# జీవితంలో చేసే మంచి పనులే చివరి వరకు మనకు తోడుగా ఉంటాయి

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** జీవితంలో మనం చేసే మంచి పనులే మనకు చివరి వరకు తోడుగా ఉంటాయని,ఈ ప్రపంచం వదిలి వెళ్లే సమయంలో మనం చేసిన మంచి మాత్రమే అందరికీ గుర్తుండి పోతుం దని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలె క్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మంది రంలో వైద్య శాఖ సీనియర్ అసిస్టెంట్ కుమారుడి వైద్య ఖర్చుల నిమిత్తం సేకరించిన 15 లక్షల 73 వేలు విరాళం పంపిణీ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పాల్గొ న్నారు.కమాన్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీని యర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న రాజగోపాల్ కుమారుడి గుండె సంబంధిత చికిత్స బెంగళూర్ ఆసుప త్రిలో చేయించేందుకు వైద్య ఖర్చుల నిమిత్తం కలెక్టర్ గారి పిలుపుతో జిల్లా అధికారులు, జిల్లాలోని ఉపాధ్యాయులు వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు, వివిధ ఉద్యోగ, ఉపాధి సంఘాల ప్రతినిధులు 15 లక్షల 73 వేల 634 రూపాయలు సేకరించడం జరిగింది. జిల్లాలోని టీఎన్జీ వోలు, గెజిటెడ్ అధికారుల ఉద్యోగుల సంఘం, వివిధ ఉపాధ్యాయ సంఘాలు, జిల్లా అధికారులు, ఇతర ఉద్యో గులు తమకు తోచినంతగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందించారని, ఇప్పటి వరకు మొత్తం 15 లక్షల 73 వేల 634 రూపా యలు సేకరించామని, వీటిని రాజగోపాల్ వారి కుమారుని వైద్య చికిత్స నిమిత్తం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు తూము రవీందర్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, మార్కెటింగ్ జిల్లా అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ కు ఓటేస్తే బిజెపికి వేసినట్టే..



**ప్రజాపక్షం / హుజురాబాద్ :** ఇండియా కూటమి అభ్యర్థిగా కరీంనగర్ పార్లమెంట్ కు పోటీ చేస్తున్న వెలిచాల రాజేందర్ రావు గెలు పును మతతత్వ శక్తులకు దానికి పరోక్షంగా సహకరించే శక్తులు అడ్డుకోలేవని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి అన్నారు. హుజురాబాద్ మండల కేంద్రంలో కూరగా యల మార్కెట్, జమ్మికుంట రోడ్డు లో సీపీఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. వెలిచాల రాజేందర్ రావు గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని ప్రతి బూత్‌లో ప్రతి ఓటర్లు కలిసి మోదీ నిరం కుశ పాలనపై చైతన్య పరచాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారావు వెంకటేష్, జిల్లా సహాయ కార్యదర్శి కేశవోయిన రాము యాదవ్, సీపీఐ పట్టణ కార్యదర్శి ముత్త రాజు, ఏఐఎస్ఎఫ్ నాయకులు రోహిత్, అభి, సందీప్, సీపీఐ నాయకులు అన్నే ఐలయ్య, మల్లయ్య, ఎల్లమ్మ, జల్లా గీతా, మాధురి, మజిర రెడ్డి, మంజుల రెడ్డి, బండి మమ్మీ తది తరులు పాల్గొన్నారు.

# బిజెపి,ఆర్ఎస్ఎస్, మోదీ ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడుదాం

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** సిపిఐ, కాంగ్రెస్ పార్టీల ఆద్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేంద ర్‌రావుకు మద్దతుగా పదవ డివిజన్ కట్టరాంపూర్‌లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్బంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కాంగ్రెస్ నగర ఉపాధ్యక్షులు బత్తిని చంద్రయ్యగౌడ్‌లు మాట్లా డుతూ మోదీ పదేళ్ల పాలనలో దేశవ్యాప్తంగా హిందుత్వ ఫాసిస్టు శక్తులు పేట్రేగిపోయాయని, దళితు లపై, ఆదివాసీలపై, మహిళలు, మైనార్టీలపై దాడులు, హింస పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లిం, క్రిస్టియన్ తదితర మైనార్టీ మతాలకు వ్యతిరే కంగా హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ దేశ సమైక్యతకు, లౌకిక ప్రజాస్వామిక విధానాలకు తూట్లు పొడుస్తూ హిందువులను బిజెపి మభ్యపెడుతుంద న్నారు. దేశంలోని మణిపూర్‌లో మైనార్టీలపై తెగలపై ఎడతెగని హత్యాకాండ కొనసాగిస్తున్నారని, రామ మందిర నిర్మాణం, పౌరసత్వ సవరణ చట్టం, ఆర్టికల్ 370 రద్దు తదితర చట్టాలతో మైనార్టీలను కేంద్రంగా చేసుకుని దాడులు చేస్తూ వారిని అభద్రతా భావానికి గురిచేస్తున్నారన్నారు. లౌకిక, ప్రజాస్వామిక వాదు లపై, ఆలోచనపరులపై పాశవిక నిర్బంధాన్ని బిజెపి అమలు చేస్తున్నారని, రాజ్యాంగపరంగా ఏర్పడిన సంస్థలను తన చెప్పుచేతల్లో పెట్టుకుని మోదీ ప్రభుత్వం చట్టసభలను నామమాత్రం చేస్తున్నద న్నారు. ప్రతిపక్ష రాజకీయ పార్టీల నాయకులు, ముఖ్య మంత్రులను అరెస్టు చేస్తున్నదని, పార్లమెంటరీ ఫాసి జాన్ని దేశంలో అమలు చేస్తున్నదని ఆరోపించారు.



పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని, దాని మిత్రపక్షాలను ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థి రాజేందర్‌రా వును గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ, కాంగ్రెస్ నాయకులు కొంకటి మమత, మంజుల, పోచయ్య, ప్రశాంత్, పద్మ, హరి, శ్రీనివాస్ రెడ్డి, కవిత, సంధ్య, సౌమ్య తదితరులున్నారు.

## కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ నేతలు



**ప్రజాపక్షం/బుగ్గారం :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్ బిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్య క్షులు, చందయ్యపల్లె మాజీ సర్పంచ్ ఎన్నం కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు వేముల సుభాష్, నర్సాగౌడ్ నాయకత్వంలో గట్టు గంగారాం, బుర్ర రమేష్ ల ఆధ్వర్యంలో 30 మంది బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో చేరగా పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణ ను గెలి పించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో కర్ర విక్రం రెడ్డి, పూజల కనకయ్య, పాదం మలేశం, గంగారాం, దుబ్బయ్య, రాజయ్య, సత్య నారాయణ, శ్రీనివాస్, మల్లేశం, ప్రభాకర్, శంకర్, రాజేశం, లక్కం మల్లయ్య, ఎల్లయ్య తదిత రులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీజీకి ఘన స్వాగతం

**ప్రజాపక్షం/చొప్పదండిః** దేశంలో జరుగుతున్న సార్వ త్రిక ఎన్నికల్లో భాగంగా వేములవాడకు వచ్చిన భారత ప్రధాని నరేంద్రమోదీకి కరీంనగర్ పార్లమెంటు నియోజ కవర్గంలోని చొప్పదండి పట్టణ బిజెపి అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్ గౌడ్‌కు ప్రధాని స్వాగతం పలికే అదృష్టం దక్కింది. చిన్ననాటి నుంచి ఏబీవిపి కార్యకర్తగా అంచెలం చెలుగుగా, చొప్పదండి పట్టణ అధ్యక్షుడిగా ఎదిగిన ప్రశాంత్‌కు ప్రధాని మోదీకి స్వాగతం పలికే అవకాశాన్ని కరీంనగర్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ప్రశాంత్‌కు అవకాశం కల్పించడంతో చొప్పదండి బిజెపి పట్టణ శ్రేణుల్లో ఒక్కసారిగ అంబరాన్ని అంటే



సంబరాలతో మునిగి తేలారు. కమలం పువ్వు గుర్తు చేతిపై పచ్చబొట్టు వేసుకున్న ప్రశాంత్ పార్టీ పై ఉన్న అభి మానాన్ని చాటుకున్నారు. భారత ప్రధాని నరేంద్రమోదీని కలిసే అవకాశం కల్పించిన ఎంపి బండి సంజయ్‌కు ప్రశాంత్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎన్నికల్లో ఉపాధి హామీ కూలీల ఓట్లే కీలకమా...?

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** గత కొన్నిరోజులుగా కొనసాగు తున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో మూడు పార్టీల నేతలు ప్రత్యేకంగా ఉపాధి హామీ కూలీలను ప్రసన్నం చేసుకోవడంలో బిజి అయిపోయారు. గతంలో ఎన్నికల ప్రచారంలో ప్రతి గ్రామంలో నాయకులు బహిరంగ సభలు ఏర్పాటు చేసుకుని విస్తృతంగా ప్రచారం చేసే వారు. కానీ ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం ప్రతి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి కూలీలను ప్రసన్నం చేసుకుని ఓట్లను అభ్యర్థించడం ఈ పార్లమెంట్ ఎన్నికల్లో నయా ట్రెండ్‌గా మారింది. ఇలా ప్రతి పార్టీల నాయకులు ప్రత్యేకంగా ఉపాధి హామీ కూలీ లను కలిసి ఓట్లను కోరుతుండడంతో కూలీల ఓట్లే కీల



కంగా మారనున్నాయనే సందేహాలు స్థానికుల్లో వ్యక్తం అవుతున్నాయి. కాగా ప్రచారమంతా ఉపాధి కూలీల చుట్టే తిరుగుతుండడంతో గ్రామాల్లో ఎన్నికల హడావిడి కనిపించడం లేదు.

## దళితులను మోసం చేసిన పార్టీలకు ఓట్లు వేయం



**ప్రజాపక్షం/మల్లాపూర్:** 10 సంవత్సరాలుగా పరిపాలిస్తున్న కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో బిఆర్ ఎస్ ప్రభుత్వాలు దళితులపై కపట ప్రేమ చూపి మోసం చేశాయే తప్ప దళితుల అభ్యున్నతికి పాటు పడిన సందర్భాలు లేవని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు బండపల్లి రాజన్న (మాదిగ) అన్నారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయకుల తో కలిసి కార్యాలయం ముందు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు . అనంతరం మాట్లాడుతూ ఎస్సీ లకు ఎప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలబడిందని, అందుకే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకై పూర్తిస్థా యిలో మద్దతు ఇస్తున్నామని ప్రతి ఒక్క దళితుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డికి ఓటు వేసి గెలి పించాలని కోరారు. బిజెపి ఎస్సీ వర్గీకరణ విష యంలో అబద్ధపు ప్రకటన చేస్తూ కాలయాపన చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదిత రులు ఉన్నారు

## గొల్లపల్లి మోడల్ స్కూల్లో ఇంటర్ ప్రవేశాలు ప్రారంభం

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో ఇంటర్ మొదటి సంవ త్సరం లో ప్రవేశాల కోసం ఆన్ లైన్ దరఖాస్తులు ప్రారంభం అయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ ఈర వేణి రాజ్ కుమార్ తెలిపారు. ఈ సంవత్సరం పదవ తరగతి ఉత్తీర్ణులైన ఆసక్తిగల విద్యార్థిని, విద్యార్థులు ఈనెల 10 నుంచి ఈనెల 31 లోగా www.tsmodalschools.com వెబ్ సైట్ లో ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొని దరఖాస్తు ఫారం ను పాఠశాలలో సమర్పించవలెను. ఎంపీసీ, బైపిసి, ఎంఈసి, సిఈసి నాలుగు గ్రూపులలో ఒక్కొక్క గ్రూప్ కి 40 సీట్లు అందు బాటులో కలవు. అదునాతన సైన్స్ ల్యాబ్ లు బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్ ల్యాబ్ లు, విద్యార్థులందరికీ



కళాశాలలో ఎంసెట్, నీట్, జేఇఇ కోచింగ్ ఎలాంటి అడ్మి షన్ ఫీజు లేకుండా అత్యున్నత ప్రమాణాలతో ఆంగ్ల మాధ్యమంలో బోధన జరుగును. ఈ సదవకాశాన్ని గ్రామీణ ప్రాంత విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరని కళాశాల ప్రిన్సిపల్ ఇరవేణి రాజకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## నిరుపేదలకు ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే..

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** కరీంనగర్ జిల్లాలో 2004 నుంచి 2014 వరకు అధికారంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే నని యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అబ్దుల్ రెహ మాన్ అన్నారు. సిటీ కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2014 నుంచి 2023 వరకు పదేళ్లలో టిఆర్ఎస్ ఎన్ని డబుల్ బెడ్‌రూంలు ఇచ్చారో చర్చకు సిద్ధమా? అని ప్రశ్నించారు. 2004 నుంచి 2014 వరకు వైఎస్ఆర్ హయాంలో 39825 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారని, గత 2014 నుంచి 2023 వరకు పదేళ్ల పాటు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం కరీంనగర్‌లో కేవలం 207 కుటుంబాలకే డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు. పేదల కోసం అహర్నిషలు



కృషి చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. తిరిగి కాంగ్రెస్ హయాంలో కనీవినీ ఎరుగని రీతిలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి రుణం తీర్చుకుంటుందన్నారు. సమావేశంలో మహమ్మద్ అమీర్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్, కీర్తి, శేహెన్నా, తిరుపతి, అశ్రాఫ్ తదితరులున్నారు.

## బిఆర్ఎస్ చెందిన ఆటో సంఘం సభ్యులు కాంగ్రెస్‌లో చేరిక..

**ప్రజాపక్షం/మెట్ పల్లి :** పట్టణంలో శక్రవారం బిఆర్ఎస్ పార్టీకి చెందిన 25 మంది ఆటో సంఘ



సభ్యులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండి. షాకీర్ సిద్ధికీ అధ్యర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంద రోజుల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో కాజా పాషా, శ్రీను, సత్యం, శంకర్, పాటు మరో 25 మంది సభ్యులు పార్టీలో చేరారు.

## బిజెపికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ఈనెల 13వ తారీఖున జరిగిన పార్లమెంట్ ఎన్ని కల్లో బిజెపి పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి



నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి నాయకులు ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి కూలీలకు వివరించి మోడీ కి ఓటు వేసి గెలిపించాలని కూలీలను కోరారు. అనంతరం మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సోమ అశ్విన్ కుమార్ గుప్త, మహిళా నాయకురాలు ఎర్ర లక్ష్మి, మండల ఉపాధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి, నాయకులు పుప్పాల మహేష్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బండి సంజయ్‌కు ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఈసీ నోటీసులు

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** కరీంనగర్ ఎంపి బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈనెల 6న కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మల్యాల సుజిత్ కుమార్ జిల్లా ఎన్నికల అధికారికి చేసిన ఫిర్యాదు మేరకు వివరణ కోరుతూ బండి సంజ య్‌కుమార్‌కు ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసింది. ఈ నెల 11న ఎన్నికల అధికారి మున్సిపల్ కమిషనర్ ఎదుట విచారణకు హాజరుకావాలని పేర్కొంది.

## ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా



**ప్రజాపక్షం/పెగడపల్లిః** లోక్‌సభ ఎన్నికల్లో పెద్దపల్లి లోక్‌సభ స్థానానికి బిఆర్ఎస్ నుంచి పోటీ చేస్తున్న నాకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థజ, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కార్నర్ మీటింగ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన తప్పుడ ఆరు గ్యారంటీలను అమలు చేసే వరకు ప్రశ్నించే గొంతుకను కావా లంటే ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాజీ మంత్రి రాజేశం గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ ఓరుగంటి రమణారావు, మంత్రి వేణుగో పాలు, ఎంపిపి గోలి శోభ సురేందర్ రెడ్డి, వైఎస్ ఎంపిపి గాజుల గంగాధర్, ఎంపిటిసి బొమ్మెన జమున స్వామి, జిల్లా సీనియర్ నాయకులు ఇరుగురాల ఆనందం, మాజీ వైఎస్ ఎంపిపి కరుణాక ర్‌రావు, మాజీ సర్పంచులు రాజేశ్వర్‌రావు, కొండయ్య, బాల్సాని నిహారిక శ్రీనివాస్, ఏఎంసి వైఎస్ చైర్మన్ రాజు, ఆంజనేయులు, నాయకులు కొమురవెల్లి ఆనందం, బండి వెంకన్న, నేరెళ్ల గంగా ధర్, రాజశేఖర్ గౌడ్ తదితరులున్నారు.

# బొగ్గు బ్లాకుల వేలం లేకుండా సింగరేణికి గనులను కేటాయించాలి




**ప్రజాపక్షం/నస్పూర్ :** బొగ్గు బ్లాకుల వేలాన్ని అడ్డుకుంటేనే సింగరేణి సంస్థ మనుగడ సాధ్యమని టిబిజికెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజి రెడ్డి అన్నారు. శుక్రవారం నస్పూర్ ప్రెస్ క్లబ్ లో విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం, గుర్తింపు సంఘం సింగరేణి సంస్థ కేంద్ర ప్రభుత్వం నిర్వహించే బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొనాలని చెప్పడం సరికాదని అన్నారు. వేలంలో పాల్గొంటే సింగరేణి సంస్థకే గనులు వస్తాయన్న గ్యారెంటీ లేదని, ప్రైవేట్ సంస్థలకు కూడా రావచ్చునని తెలిపారు. వేలం లేకుండా సింగరేణి సంస్థకు గనులను కేటాయించాలన్నారు. కార్మికుల సంఖ్య తగ్గుదలపై ఇతర కార్మిక సంఘాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని కార్మికుల తగ్గుదల గురించి ఎక్కడ చర్చకు పిలిచిన టిబిజికెఎస్ యూనియన్ సిద్ధంగా ఉందని తెలిపారు. జాతీయ కార్మిక సంఘాల అనాలోచిత నిర్ణయం కారణంగా వారసత్వ ఉద్యోగాలు లేకుండా పోయాయని ఆరోపించారు. టిబిజికెఎస్ యూనియన్ పోరాటంతోనే గని కార్మికులకు వారసత్వ ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. సింగరేణి కార్మికులకు ఎన్నో హక్కులు సాధించిన ఘనత తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి దక్కుతుందన్నారు. పెన్షన్ విధానంలో మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కార్మికుల సమస్యలు తెలిసిన వ్యక్తి, మాజీ సింగరేణి కార్మికుడు, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను కార్మికులు, కోల్ బెల్ట్ ప్రాంత ప్రజలు ఆలోచించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, పెట్టం లక్ష్మణ్, పానుగంటి సత్తయ్య, పొగాకు రమేష్, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అన్వేష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రమేష్, సందీప్ రెడ్డి, కేతిరెడ్డి తిరుమల్, నరేష్, హరీష్, రవి బ్రాంచ్ నాయకులు పాల్గొన్నారు.

## సెంటిమెంటుతో గెలిచి ప్రజలను మరిచారు



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** సెంటిమెంటుతో కొంగుచాచి ఓట్లు అడుగుతున్నాం.. మాకు ఓటేయండి అంటూ ఓట్లను అభ్యర్థించి గెలిచిన తర్వాత ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డి ప్రజలను పూర్తిగా మరిచిపోయారని హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంఆచర్జి వొడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ ఉపాధిహామీ పనులు తీసుకుని వచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం అని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రోజు కూలీ రూ.400లకు పెంచుతామని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలలో ఐదు గ్యారెంటీలను నెరవేర్చడం జరిగిందని, ప్రజలు సంతోషంగా ప్రజాపాలనలో ఉన్నారని, ప్రతిపక్ష నాయకులు కావాలని విమర్శలు చేస్తూ రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆగస్టు 15న రైతన్నలకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## మల్యాల గ్రామంలో బిఆర్ఎస్ ఇంటింటా ప్రచారం



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** కరీంనగర్ బిఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆధ్వర్యంలో వినోద్‌కుమార్ కోడలు డాక్టర్ హర్షిని, ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్ శుక్రవారం సాయంత్రం ఇల్లందకుంట మండలం మల్యాల గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వల్లనే అభివృద్ధి జరుగుతుందని, వినోద్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ అధ్యక్షులు పాల్గొన్నారు.

## కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే



**ప్రజాపక్షం/జైనూర్ :** కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని జైనూర్ ఎంపిటిసి అజ్జులాల అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం జైనూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ నుండి ర్యాలీగా వెళ్తూ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అవగాహన ఉండి ప్రజల కొరకు అనేక పోరాటాలు చేసి సఫలీకృతమైన నిరుపేద ఆదివాసీ కుటుంబానికి చెందిన ఆత్రం సుగుణక్కను అధిక మెజారిటీతో గెలిపించుకొని జిల్లా అభివృద్ధికి తోడుగా నిలుద్దామని అన్నారు. ప్రజా సమస్యల పట్ల పరిపూర్ణమైన అవగాహన కలిగి ఉండి సామాజిక దృక్పథం తో ముందుకు వెళుతున్న సుగుణ ను గెలిపించే బాధ్యత మన అందరిదని అన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం, సమ సంక్షేమం ఒక కాంగ్రెస్ తోనే సాధ్యమన్న విషయాన్ని ప్రజలందరూ గుర్తించాలని, రాష్ట్రంలో ఇచ్చిన హామీలన్నింటినీ దశలవారీగా అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించి కేంద్రంలో అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి



**ప్రజాపక్షం /జైనూర్ :** కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి జరుగుతుందని, గతంలో కాంగ్రెస్ హయాంలోనే పేదలకు ఇందిరమ్మ ఇల్లులు వచ్చాయని మండల అధ్యక్షుడు ముఖీద్ అహేమద్ అన్నారు. శుక్రవారం మండలంలోని అద్దెసర, అంద్ గూడా, బూసిమెట్ట, సితకర్ర, కొండిబాగుడా గ్రామాల్లో స్థానిక నాయకులతో కలసి ఇంటింటికి ప్రచారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే పేదల రాజ్యం వస్తుందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి ఎంపి అభ్యర్థి సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అన్ని వర్గాలకు సమన్యాయం, సమ సంక్షేమం ఒక కాంగ్రెస్ తోనే సాధ్యమన్న విషయాన్ని ప్రజలందరూ గుర్తించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఇచ్చిన హామీలన్నింటినీ దశలవారీగా అమలు చేస్తుందని తెలిపారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**ప్రజాపక్షం/తిర్యాని :** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు సిర్పూర్ నియోజకవర్గం కోఆర్డినేటర్ జువ్వాజీ అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. మండలంలోని మాజీ సర్పంచ్ లు మమత, దేవు, గోపాల్, లక్ష్మణ్ లు కాంగ్రెస్‌లో చేరగా డిసిసి అధ్యక్షులు విశ్వప్రసాద్ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమపథకాలను వివరించారు. కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిత్తరి సాగర్, మండల నాయకులు పెరుమాండ్ల వెంకటేశం గౌడ్, మేడిశెట్టి శంకర్, పడగల అమర్, బుద్దె చిన్నయ్య, వెద్మ శంకర్, సోనేరావు, లచ్చు, భీమయ్య, గుండం రారాజు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సింగరేణిలో ప్రైవేటీకరణ ఆగాలంటే కాంగ్రెస్‌కి ఓటేయండి



**ప్రజాపక్షం/మందమర్రి:** కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధాని, అంబానీ లకు కొమ్ముకాస్తూ ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తోందని ఐఎన్‌టియుసి నాయకులు జనక్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కెకె ఒసిలో స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో పది యేండ్లు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశంలో నిరుద్యోగత పెంచిందని, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తూ యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేసిందని మండిపడ్డారు. దేశ వ్యాప్తంగా జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా తోడ్పడాలని, కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యం అని, సింగరేణి ప్రైవేటీకరణ అడ్డుకోవడం కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నాయకులు, సింగరేణి కార్మికులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం



**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ పట్టణంలోని వివిధ వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎంపీ వెలిచాల రాజేందర్ రావు గెలిపించాలని సిపిఐ సంపూర్ణ మద్దతును తెలుపుతూ సిపిఐ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ కడారి రాములు ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పందుగ పోశమల్లు తదితరులు పాల్గొన్నారు. వేములవాడ రూరల్ మండలం అగ్రహారం గ్రామంలో ఇస్లాం నగర్ లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి కడారి రాములు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడే విధంగా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని, బిజెపి బిఆర్ఎస్ పార్టీలు చేసే మోసపు ప్రచారాన్ని నమ్మవద్దని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## గ్రామపంచాయతీ ట్రాక్టర్ డబ్బా టైర్లు ఎత్తుకెళ్లిన దొంగలు





**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండలంలోని గడ్డివానిపల్లి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ డబ్బా రెండు టైర్లు గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. అదే విధంగా గతంలో గ్రామపంచాయతీకి సంబంధించిన ఫ్యాన్, మోటార్ గతంలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించడం జరిగిందన్నారు. ఈ విషయంలో గత గ్రామ పంచాయతీ పాలకవర్గం నిర్లక్ష్యం వహించిందన్నారు. శుక్రవారం ఇల్లందకుంట పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐకు ఫిర్యాదు చేసి నిందితులను తొందరగా గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు గడ్డి శ్రీనివాస్, సల్పాల సాయిలు, చింతల ఐలయ్య, గొర్ల అనిల్ తదితరులున్నారు.

## బిజెపి ఇంటింటి ప్రచారం



**ప్రజాపక్షం/చొప్పదండి:** బిజెపి కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి బండి సంజయ్ కుమార్‌ను గెలిపించాలని కోరుతూ శుక్రవారం చొప్పదండి పట్టణంలోని 13వ వార్డులో బిజెపి నాయకులు జిట్టకుమార్ ఆధ్వర్యంలో గడపగడపకు తిరిగి బొట్టుపెట్టి కరపత్రాలు పంచి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా జిట్ట కుమార్ మాట్లాడుతూ దేశ ప్రధానిగా మూడోసారి నరేంద్రమోదీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు. బండి సంజయ్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, అర్దవెల్లి శ్రీనివాస్, అఖిల్, జిట్ట శీను తదితరులున్నారు.

## మృతుల కుటుంబానికి బియ్యం అందజేత



**ప్రజాపక్షం/వీణవంక:** వీణవంక మండలం కోర్కల్ గ్రామానికి చెందిన పూదరి కుమార్ అనారోగ్యంతో మృతి చెందగా ఇట్టి విషయం తెలుసుకున్న అతిధి దేవలపర్స్ అధినేత కొమ్మిడి రాకేష్ రెడ్డి తాను స్వయంగా వెళ్లి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు తన వంతు సాయంగా 50 కెజిల బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి, దేశాయిపల్లి కొండల్ రెడ్డి, సాహెబ్ హుస్సేన్, తిరుపతిరెడ్డి, రామ్ గోపాల్‌రెడ్డి, గురువారెడ్డి, జైపాల్ రెడ్డి, శ్రీనివాస్, రాకేష్ గ్రామస్తులున్నారు.

# ఎన్నికల రోజున సెక్టర్ అధికారులంతా బాధ్యతతో వ్యవహరించాలి

**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** ఈ నెల 13న జరిగే పార్ల మెంట్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా అధికారులంతా బాధ్యతతో వ్యవహరించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్, సిర్పూర్ సహాయ ఎన్నికల అధికారి దీపక్ తివారీ అన్నారు. ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ఉండేం దుకు సిర్పూర్ నియోజకవర్గం పరిధిలోని సెక్టర్ అధికా రులందరికి కాగజ్ నగర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలలో ఏమైనా ఇబ్బందులు తలెత్తిన



పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఈసిఐఎల్ ఇంజనీర్ తో అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఎల క్షన్ ముందు రోజున, ఎలక్షన్ రోజున సెక్టర్ అధికా రులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ స్టేషన్లో అద నపు సిబ్బందిని ఇవ్వడం జరుగుతుందని, అదేవి ధంగా ఓటింగ్ ముగిసిన తర్వాత వచ్చే ఓటింగ్ యంత్రాలు, పత్రాలను తీసుకోవడానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా సెక్టార్ అధికారులు అందరూ సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించాలని దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్ర మంలో ఎన్నికల అధికారులు, మాస్టర్ ట్రైనర్స్, పలు వురు సిబ్బంది పాల్గొన్నారు.

## గడ్డం వంశీకృష్ణ గెలుపుకు ఎస్‌సి, ఎస్‌టి వెల్ఫేర్ మద్దతు



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపుకు సంపూర్ణ మద్దతు తెలుపుతు న్నామని ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగస్తుల వెల్ఫేర్ అసోసి యేషన్ జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఎస్ఆర్‌పి 1 గనిలో ఏర్పాటు చేసిన ద్వారా సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియా కార్మికులందరూ పార్ల మెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీకృష్ణను గెలిపించాలని కోరారు. అనంతరం నూతన పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీకృష్ణ ను అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరుతూ మెడలో కండువాను కప్పి సంపూర్ణ మద్దతును పలికారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ దేగల ప్రవీణ్ కుమార్, బ్రాంచ్ కార్యదర్శి వెంకటేష్, నక్క సుమన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కుక్క వాసు, ఫిట్ సెక్రటరీలు మహేం దర్, వెంకటేష్, తిరుపతి, కమల్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## జోరుగా బి.ఆర్.ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం..



**ప్రజాపక్షం/కుంటాల:** ఆదిలాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు గెలుపు కు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ పడకంటి దత్తాద్రి ఆధ్వర్యంలో శుక్రవారం జోరుగా ప్రచారం నిర్వహించారు.మండలంలోని వెంకూర్,ఓలా,సూర్యాపూర్,మేధాన్‌పూర్,గ్రామా లలో గడపగడపకు తిరుగుతూ ఓటర్లకు కరప త్రాలు ఇస్తూ ఓట్లను అభ్యర్థించారు.ఈ సంద ర్భంగా మాట్లాడుతూ..బిఆర్ఎస్ తోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని గత ప్రభుత్వంలో కేసీఆర్ చేప ట్టిన అభివృద్ధి సంక్షేమ పనులు దేశంలోనే ఆద ర్శంగా నిలుస్తున్నాయని అన్నారు.సంక్షేమ పథ కాల కొనసాగింపు కోసం ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ కు పంపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంద న్నారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెంటవార్ దశరథ్,సూర్య పూర్ మాజీ సర్పంచ్ బక్కి భోజన్న,మండల జాగృతి కన్వీనర్ బోగ లక్ష్మన్,సంతోస్,మహా రాజ్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశ అభ్యున్నతికి భవిష్యత్తు కు బిజెపికి ఓటు వేయండి

**ప్రజాపక్షం/లోకేశ్వరం:** మండల కేంద్రంలో కార్యక ర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆదిలాబాద్ పార్ల మెంటు బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్ పాల్గొని స్థానిక శాసనసభ్యులు రామారావు పటేల్ ఈ సంధ ర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లోని వైకుంఠధామాలు విద్యుత్ వెలుగులు బిజెపి ప్రభుత్వ పథకాలే అని ఎటు చూసిన జనం తమ ఓటు బీజేపీ కేనని మద్దత్తు తెలు పుతు ప్రచారానికి మద్దత్తుగా నిలుస్తున్నారు. తామే కాకుండా తమతో పాటు మరో పది మంది బీజేపి కే ఓటు వేసేలా కృషి చేస్తామని స్పష్టం చేస్తున్నారు. బీజేపీ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ గత పది సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి కళ్లకు కడుతూ ప్రచా రాన్ని కొనసాగించారు. బీజేపి ఎంపీ అభ్యర్థి గోడం నగేష్..అయోధ్య రామ మందిరం కు నరేంద్ర మోడీ



కృషి చేశారని 370 ఆర్టికల్,కరోనా సమయంలో సేవలు అందించడం జరిగిందని తెలియజేశారు. దేశ ఉజ్వలమైన భవిష్యత్తు కొరకు, అభ్యున్నతి కొరకు మరొ సారీ నరేంద్రమోడీ ప్రధాని చేయడమే లక్ష్యంగా కమ లంపువ్వు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సభ్యులు, మండల పార్టీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలు, హక్కులను కాలరాస్తున్న బిజెపిని ఓడించండి

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** కార్మిక చట్టాలు, హక్కు లను కాలరాస్తున్న బిజెపిని ఓడించాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం శ్రీరాంపూర్ లోని సింగరేణి కాలరీస్ ఎంప్లా యిస్ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి పార్ల మెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతు తెలుపుతున్నామన్నారు. కేంద్రంలో అధికా రంలో ఉన్న మోదీ ప్రభుత్వం కొత్త గనులకు అనుమ తులు ఇవ్వకుండా వేలం పాటలు పెట్టి ప్రైవేట్ వారికి అప్పగిస్తూ సింగరేణి ఉనికి కోల్పోయేలా వ్యవహరిస్తుం దన్నారు. 44 చట్టాలను 4 కోడ్లుగా ఏర్పాటుచేసి కార్మి కులకు తీరని అన్యాయం చేస్తున్నారని చెప్పారు. ఈనెల 13 వ తేదీన జరగబోయే ఎలక్షన్లలో బిజెపికి వ్యతిరే



కంగా కాంగ్రెస్ కు అనుకూలంగా ఇండియా కూటమి తరపున నిలబడ్డ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీని గెలిపిం చాలని కోరారు. ఈ సమావేశంలో బ్రాంచ్ అధ్యక్షులు గుల్ల బాలాజీ, కార్యదర్శి అంబాల శ్రీనివాస్, ఆర్గనై జింగ్ సెక్రెటరీ వెంగళ శ్రీనివాస్, కస్తూరి చంద్రశేఖర్, తోడే సుధాకర్, మిడివెల్లి శ్రీనివాస్, వెరుక సదానందం, సాయిల శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

## ఎస్‌సి, ఒబిసి, మైనారిటీలను బిజెపి పార్టీ మోసం చేసింది

**ప్రజాపక్షం/బెల్లంపల్లి:** ఎస్‌సి ఓబిసి మైనార్టీలను బిజెపి పార్టీ మోసం చేసిందని ఎస్‌సి, ఎస్‌టి ఓబిసి మైనార్టీ ఆర్గ నైజర్స్ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్వర్ రాజ్ అన్నారు. శుక్ర వారం బెల్లంపల్లి ఎంఎల్ఏ గడ్డం వినోద్ వెంకటస్వా మితో కలిసి నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లా డారు. ఎస్, ఎస్‌టి ఓబిసి మైనార్టీలను బిజెపి పార్టీ మోసం చేసిందని, గత పది సంవత్సరాలలో బిజెపి పరి పాలన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు కేవలం 60 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణను



గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో డాక్టర్ నీల కంఠేశ్వరరావు, హజార్ వీర్, భీమ్ సేన్, వెంకట స్వామి, శ్రీనివాస యాదవ్, హబీబ్ హైమద్, మాణిక్ డోంగ్రే, మునిరుద్దిన్, నాగేశ్వరరావు సుదర్శన్ నేత, రాంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ శ్వేత, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి సుగుణను గెలిపించాలి

**ప్రజాపక్షం/కాగజ్ నగర్ రూరల్ :** ఈనెల 13న జరగ నున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించా లని జిల్లా జడ్‌పి ఇంచార్జ్ చైర్మన్ కోనేరు కృష్ణారావు కోరారు. శుక్రవారం మండలంలోని జగన్నాథ్ పూర్, బోడేపల్లి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. పార్ల మెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లి ఆత్రం సుగుణను చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కూలీలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధి కారంలో వచ్చిన వెంటనే ఉపాధి కూలీలకు ప్రతి ఒక్క రికి 400 రూపాయల దినసరి కూలీని పెంచేందుకు



రాహుల్ గాంధీ గ్యారెంటీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యుడు సిద్ధిక్ , మాజీ ఎంపిటిసి నాగేందర్, మాజీ సర్పంచ్ రాజన్న,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజన్న ను దర్శించుకొన్న సినీ దర్శకుడు వేణు



**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర్ స్వామి వారిని సినీ దర్శకుడు వేణు బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మాండపం లో అర్చ కులు వేదోక్త ఆశీర్వదించారు. సీనియర్ పాత్రికేయులు కాయితి బాలు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లాలో రోడ్ షోలో పాల్గొన్న కెటిఆర్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** జిల్లా కేంద్రంలో గురువారం రాత్రి 9.30 ప్రాతంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో బీ.ఆర్.ఎస్ పార్టీ నిర్వహించిన కార్నర్ మీటింగ్ కు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు గురు వారం రాత్రి హాజరయ్యారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిందని వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఆత్రం సక్కును అత్యధిక మెజారిటీతో గెలిపించా లని కోరారు.అనంతరం శాలువాలతో సత్కరించారు.కార్యక్ర మంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,కోరిపెల్లి రామేష్ రెడ్డి,మార గోండ రాము,తుల శ్రీనివాస్,లోలం శ్యామ్ సుందర్ పార్టీ కార్యక ర్తలు ,నాయకులు పాల్గొన్నారు.

## ఓటింగ్ శాతాన్ని నమోదు చేయాలి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** ఈఓ తెలంగాణ రూపొం దించిన నూతన యాప్ లో ఓటింగ్ శాతాన్ని నిర్దేశించిన సమయం ప్రకారం నమోదు చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సూచించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సెక్టార్ ఆఫీసర్స్ కు సీఈఓ తెలంగాణ రూపొం దించిన టీ టీయారా యాప్ పై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యాప్ డౌన్లోడ్ విధానం, దానిలో వివరాలు నమోదు చేసే పద్ధతిపై వివరించారు. అనంతరం అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడారు. సెక్టార్ ఆఫీసర్స్ తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఎంత ఓటింగ్ శాతం నమోదు అయిందో తెలు సుకొని, దానిలో అప్ లోడ్ చేయాలని సూచించారు. యాప్ విని యోగం, వివరాల నమోదు, మిగితా అంశాలను నోడల్ అధికారి మొహమ్మద్ రఫీ తెలిపారు. సెక్టార్ ఆఫీసర్స్ సందేహాలను నివృత్తి చేశారు. ఇక్కడ వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, సీపీఓ శ్రీనివాసా చారి తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న ఎస్‌బిఐ డిజిఎం



**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ శ్రీ రాజరాజే శ్వర స్వామి వారిని శుక్ర వారం ఎస్బిఐ డీజీఎం వివేక్ చంద్ర జైపాల్ కుటుంబ సమేతంగా రాజ న్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. స్వామివారి దర్శనం అనంతరం నాగి రెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనము అందజే శారు. ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు ప్రోటోకాల్ పర్యవేక్ష కులు సిరిగిరి శ్రీరాములు శేష వస్త్రం అందించి లడ్డు ప్రసాదంతో పాటుగా స్వామివారి మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్ర మంలో జి.వెంకటేష్ ఆర్ఎంతో స్థానిక బ్రాంచ్ మేనేజర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బందికి టోపీల పంపిణీ



ప్రజాపక్షం/ముత్తారం: ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాయిని అమరేందర్ రావు ఆధ్వర్యంలో ఆసుపత్రి వైద్య సిబ్బంది. ఆశలు వర్కర్లు, ఏఎన్ఎంల కు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య అధికారి ప్రమోద్ కుమార్ పంపించిన టోపీలను సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి అమరేందర్ రావు మాట్లాడుతూ ఆస్పత్రి సిబ్బంది వారు గ్రామాలలో సర్వేల కోసం ఇంటింటికి తిరిగే సమయంలో తప్పక ఈ టోపీలను ధరించాలని అన్నారు. గ్రామస్థాయిలో సర్వేలు చేస్తూ, రోగులకు మందులు పంపిణీ చేస్తూ ఉండే సమయంలో ఎండ తీవ్రతకు గురికాకుండా ఉండేందుకు టోపీలను వాడాలని అన్నారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు టోపీలను డిఎంహెచ్ ప్రమోద్ కుమార్ సూచన మేరకు సిబ్బందికి అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది. వీరేశం,శ్రీనివాస,లక్ష్మి ,టీబి సూపర్వైజర్ వరలక్ష్మి ,లావణ్య, దీప్తి తోపాటు మొగిలి తదితరులున్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు సేఫ్టీ పరికరాలు అందజేత



ప్రజాపక్షం/రామగిరి : రామగిరి మండలం ఆర్జీ 3 ఏరియా ఓసీపీ 2 కు సంబంధించిన ఏజెన్సీ కాంట్రాక్టర్ చిలువేరు వెంకటేశం శుక్రవారం 42 మంది కార్మికులకు సేఫ్టీ పరికరాలను ఓసిపి2 మైన్స్ వద్ద అందజేశారు.వర్క్స్ 1). సి గ్రూప్ కు సంబంధించిన వర్క్ (ఆన్ స్కిల్డ్) 28 మంది కాంట్రాక్టు కార్మికులు మరియు 2). టెక్నీషియన్స్ సంబంధించిన వర్క్ పిట్టర్స్ & ఎలక్ట్రిషన్స్ (స్కిల్డ్) 14 మంది కాంట్రాక్టు కార్మికులకు షర్టు (చొక్కా). షూస్. హెల్మెట్ (టోపీ). చేతి గ్లౌజెస్. మాస్కులు. రేడియం జాకెట్, హాస్పటల్ బుక్స్ కాంట్రాక్టు కార్మికులకు అందజేశారు.

## బిజెపిలో చేరిన బిఆర్ఎస్ మాజీ సర్పంచ్



ప్రజాపక్షం/చందుర్తి : అసెంబ్లీ ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ పార్టీ వీడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. శుక్రవారం మండలంలోని కొత్తపేట గ్రామ మాజీ సర్పంచ్ పిట్టల లాస్య ప్రసాద్ బిఆర్ఎస్ ను వీడి బీజేపీ పార్టీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ చేతుల మీదుగా కండువా కప్పుకుని బీజేపీ లో చేరారు. ఈ కార్యక్రమంలో చందుర్తి బీజేపీ నాయకులు మార్త సత్తయ్య, సిరికొండ శ్రీనివాస్, పొంచెట్టి రాకేష్, చిర్రం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో
# 144 సెక్షన్ అమలు



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : పార్లమెంట్ ఎన్నికలు మే 13న ఎన్నికలు ఉన్నందున పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు పెద్దపల్లి పార్లమెంట్ పరిదిలోని 22ధర్మపురి నియోజకవర్గం (పాక్షిక స్థాయిలోని), 23రామగుండము, 25 పెద్దపల్లి నియోజకవర్గంలలో తేది : మే 11 శనివారం సాయంత్రం 6:00 గంటల నుండి మే 13 సోమవారం సాయంత్రం 6:00 గంటల వరకు మరియు 24మంథని నియోజకవర్గం, 03చెన్నూరు, 02బెల్లంపల్లి, 04మంచిర్యాల నియోజకవర్గలలో తేది: మే 11 శనివారం సాయంత్రం 4:00 గంటల నుండి తేదీ మే 13 సోమవారం సాయంత్రం 4:00 గంటల వరకు, 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) ఉత్తర్వులు జారీ చేశారు.రామగుండం పోలీస్ కమీషనరరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులు గుంపులుగా తిరగొద్దని,రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు, గుర్తులు, ప్లకార్డులు ధరించొద్దని, ప్రదర్శించొద్దని,మైకులు, లౌడ్ స్పీకర్లు వాడరాదని, రాజకీయ పార్టీలకు సంబందించిన పాటలు, ఉపన్యాసాలు ఇవ్వకూడదని,విజయోత్సవ ర్యాలీలు, సభలు,సమావేశాలు నిర్వహించవద్దని,ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం లాంటి కార్యక్రమాలను నేరంగా పరిగణించడంతో పాటు సదరు వ్యక్తులపై, ఎన్నికల సంఘం యొక్క నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ తెలిపారు.

## రైతులు చెరువు మట్టిని పొలాల్లో వేసుకోవాలి




ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : జిల్లాలోని రైతులు చెరువు మట్టిని తమ పొలాల్లో వేసుకోవాలని, దీనివల్ల చాలా లాభాలు ఉంటాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆది రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాధారణంగా ఎండాకాలంలో నీరు ఎండిపోయినప్పుడు చెరువుల నుంచి మట్టిని తీసి ఆ మట్టిని పొలాల్లో వేసుకోవాలని, ఆ మట్టిని పొలాల్లో వేసుకోవడం వలన చెరువులలో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని, సారవంతమైన మట్టిని పొలాల్లో వేయడం ద్వారా ఆ పొలాలు సారవంతమవుతాయని, చెరువు మట్టిలో ఎక్కువగా ఉండే ఆల్గే వల్ల నత్రజని ఎక్కువగా అందుతుందని, పంట దిగుబడి పెరుగుతుందని అన్నారు. చెరువు మట్టి లోతు బట్టి అందులోని పోషకాలు ఆధారపడి ఉంటాయని, ప్రతి రెండు, మూడు సంవత్సరాలకు పొలంలో మట్టిని నింపుకోవడం ద్వారా వర్షాల వల్ల నీటి కోతకు గురైన భూములకు చికిత్స జరుగుతుందని , చెరువు మట్టి వేయడం, పచ్చి రొట్ట పెంచడం, పశువుల పేడ ఉపయోగించడం వంటివి చేయడం వల్ల భూమి గుల్లబారి పోషకాలు పెరుగుతాయని మురుగు నీటిపారుదల పెరగడమే కాకుండాఎరువుల అవసరమూ చాలా వరకు తగ్గుతుందని అన్నారు. చెరువు మట్టిని పొలాల్లో ఉపయోగించడం ద్వారా కరువు, వర్షాభావ పరిస్థితులను కూడా ఎదుర్కొనే శక్తిని నేలకు అందిస్తుందని, దిగుబడి కూడా ప్రతి పంటలోనూ ఎకరానికి 20 నుండి 30 శాతం పెరుగుతుందని అన్నారు. రైతులు తమ పొలాల్లో చెరువు మట్టి వేసుకోవాలనుకుంటే సొంత ట్రాక్టర్ ఏర్పాటు చేసుకోవాలని, ఉపాధి హామీ పథకం ద్వారా చెరువులోని మట్టి పూడిక తీసి ట్రాక్టర్లలో లోడ్ చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

## కాకా వారసుడు వంశీనే గెలిపించుకుంటాం




ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ : కాకా వారసుడు వంశీకృష్ణనే పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా గెలిపించు కొంటామని, కాకా కుటుంబంపై అనవసర ఆరోపణలు చేస్తే సహించేది లేదని మహనీయుల ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొంకూరు కైలాసం అన్నారు. శుక్రవారం రోజున పెద్దపెల్లి ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగ అని చెప్పుకుంటూ మాదిగ కమ్యూనిటీలో చిచ్చులు పెడుతున్న కొందరు నాయకులు కాక కుటుంబంతో లాభం పొందిన వారేనని, అంబేద్కర్ సంఘాల పేర్లు చెప్పుకొని చందాలు వసూలు చేసే నాయకులు కాకా కుటుంబాపై విమర్శించే స్థాయి కాదని, ఎన్ని శక్తులు అడ్డొచ్చిన చివరికి పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో గెలిచేది గడ్డం వంశీకృష్ణ అని అన్నారు. ఇప్పటికైనా స్థాయిని మరిచి మాట్లాడే వారిపై తగిన రీతిలో స్పందిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గాదం శంకరయ్య, కండె కరుణాకర్, జనగామ జనార్ధన్, కలవేన స్వామి, మంతెన వెంకటేష్, వడ్డేపల్లి ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలి



ంకాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఓటర్లను కోరారు.మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ముత్తారం మండలంలోని మైదంబండ, పోతారం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో శుక్రవారం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సదానందం, బాలాజీ మాట్లాడుతూబడుగు బలహీనవర్గాలకు భరోసా నిచ్చేది కాంగ్రెస్ పార్టీ యే అని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కూలీలకు రోజుకు 400 రూపాయలకు పెంపు చేయడం జరుగుతుందన్నారు. అలాగేఎన్నికలు కోడ్ తరువాత 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేయడం జరుగుతుందనీ అన్నారు.సోనియా గాంధీ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా 5 న్యాయ గ్యారంటీలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి అయిన గడ్డ వంశీకృష్ణ భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్వచర్లలో ఉచిత కుట్టు శిక్షణ శిబిరం ప్రారంభం



ప్రజాపక్షం/రామగిరి : రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో రేండ్ల వెంకటయ్య స్మారకర్థం ,RSK ఆపన్న హస్తం రేండ్ల శారద కుమార స్వామి ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం కల్వచర్ల గ్రామంలోశుక్రవారంRg3 &APA సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు వంటింటికి పరిమితం కాకుండా స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగడానికి ఈ కుట్టు మిషన్ శిక్షణ శిబిరం ఎంతగానో దోహదపడుతుందని గ్రామంలో ఉచిత కుట్టు మిషన్ బ్యాచ్ నెంబర్2 ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం రేండ్ల శారద కుమార స్వామి ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని మహిళలు ఈ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసకొని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని ఆమె సూచించారు.

## రైతులకు అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమే



ప్రజాపక్షం/రామగిరి: రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు15 కల్లాచేసిఅండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడువైనాల రాజు అన్నారు. శుక్రవారం కమాన్పూర్ మండలంలోనిజూలపల్లి గ్రామంలో శ్రీధర్ బాబు నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ చేతి గుర్తుకే ఓటు వేయాలని హమాలీ సంఘం మరియు రైతులను కోరారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి ఎంపీటీసీ శవ్వ శంకరయ్య జూలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు భూస తిరుపతి మాజీ సింగిల్ విండో డైరెక్టర్ మారవైన ముత్యాలు యాదవ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అభ్యంగుల కొమురయ్య యాదవ్ బోల్లపెల్లి లక్ష్మ య్య బండి లక్ష్మ ణ్ మరియు హమాలీ సంఘం నాయకులు రేగుల మొగలి పాల్గొన్నారు.

## మున్నూరు కాపులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి



ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రముఖ ఇండియన్ మెజీషియన్,గిన్నె బుక్ రికార్డ్ హోల్డర్ & సెంట్రల్ బోర్డ్ సినిమా సెన్సార్ సభ్యుడు సామల వేణు పాల్గొని మున్నూరు కాపు సభ్యులకు దిశనిర్దేశం చేశారు.ప్రముఖ ఇండియన్ మెజీషియన్ సామల వేణు మాట్లాడుతూ మున్నూరు కాపులు విద్యారంగంలోనూ,రాజకీయంగాను తదితర రంగల్లోనూ అభివృద్ధి సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్, మున్నూరుకాపు యూత్ఫోర్స్ వ్యవస్థాపకుడు రాళ్లబండి రామకృష్ణ, మున్నూరు కాపు పట్టణ అధ్యక్షులు పడాల జలంధర్, గౌరవ అధ్యక్షులు బోనగిరి మల్లారెడ్డి, గురిజాల బుచ్చిరెడ్డి, పుప్పాల మహిపాల్, పడాల సుదర్శన్, పడాల సత్యం, తిరుపతి, రాకేష్, కట్ట సత్తన్నపాల్గొన్నారు.

## ఎం.సి.ఎం.సి.అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార ప్రకటనలు ప్రచురించకూడదు

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : భారత ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎం.సీ.ఎం.సీ.) అనుమతి లేకుండా పోలింగ్ రోజున, అలాగే పోలింగ్ కు ఒక రోజు ముందు అనగా ఈ నెల 12, 13వ తేదీలలో ప్రింట్ మీడియాలో ఎలాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించకూడదని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రాజకీయ పక్షాలు, అభ్యర్థులు, ఇతరులు ఎవరైనా సరే ముందస్తుగా ఎం.సీ.ఎం.సీ. ద్వారా అనుమతి కోసం దరఖాస్తు చేసుకుని ధృవీకరణ పొందాలని పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఆదరించి ఎంపిగా గెలిపించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా



**ప్రజాపక్షం/పెగడపల్లి:** ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపిగా తనను గెలిపిస్తే పార్లమెంటు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని , యువతకు ఉపాధి కల్పిస్తానని ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో గురువారం రాత్రి ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి వంశీకృష్ణ పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్బంగా కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ పరిశ్రమలు స్థాపించి 5వేల మంది యువతకు ఉపాధి కల్పించాలని, విద్యాపరంగ పేదలకు విద్యను అందించే విధంగా కృషి చేస్తున్నానని, ఎంపిగా గెలిపిస్తే పెగడపల్లి మండలానికి కావాల్సిన విద్యాపరమైన గురుకులాలను, కాలేజీలను తెప్పిస్తానని పేర్కొన్నారు. తెలంగాణ వచ్చిన పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు కన్నీళ్లే మిగిలాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రజా పాలన వచ్చిందన్నారు. రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పుల ఊబికిలోకి నెట్టారని, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపిగా గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని కోరారు. ఈ సంధర్బంగా ఐతిపల్లి, ఎల్లాపూర్, కీచులాటపల్లి గ్రామాలకు చెందిన బిఆర్ఎస్, బిజెపి నాయకులు అధిక సంఖ్యలో కాంగ్రెస్ చేరగా వారికి ప్రభుత్వ విప్ అడ్లూరి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాములు గౌడ్, భాస్కర్, మాజీ ఎఎంసి చైర్మన్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కాటం ప్రకాష్ రెడ్డి, ఎంపిటిసిలు కడారి సుప్రియ తిరుపతి, మందపల్లి అంజయ్య, రాష్ట్ర మహిళా కార్యదర్శి శోభారాణి తదితరులున్నారు.

## పార్లమెంటు ఎన్నికల సంధర్బంగా బిజెపి విస్తృత ప్రచారం



**ప్రజాపక్షం/వీణవంక:** బిజెపి ఎంపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డిలు విస్తృత ప్రచారం చేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన అతి తక్కువ సమయంలో ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని కాంగ్రెస్ సర్కారు కోల్పోయిందన్నారు. జరగబోయే ఎన్నికల కోసం ఎన్ని అడ్డదారులు తొక్కినా, ఎన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదన్నారు. అసెంబ్లీ ప్రభారీ విజయ్‌చందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నరసింహరాజు, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, మండల కో ఆర్డినేటర్ సంతోష్ రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, శక్తికేంద్రాల ఇంచార్జిలు రాజమల్లు గోవిందరెడ్డి, సీనియర్ నాయకులు మల్లారెడ్డి, బూత్ అధ్యక్షులు విజేందర్, రాములు, పోషాలు, మాజీ సర్పంచులు శ్రీనివాస్, కొమురయ్య, హరీష్, మహేష్ తదితరులున్నారు.

## గడ్డం వంశీకి మద్దతుగా కృష్ణారావు ప్రచారం



**ప్రజాపక్షం/ధర్మపురి :** పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శుక్రవారం మండలంలో ప్రచారం నిర్వహించారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామంలోని ఉపాధి హామీ కూలీలను కలుసుకుని వంశీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. రాజకీయ కురువృద్దులు గడ్డం వెంకటస్వామి(కాక) మనుమడైనా వంశీని గెలిపించినట్లయితే యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనలో ముందు వరుసలో ఉంటారని, ఈ ఎన్నికల్లో తప్పకుండా గడ్డం వంశీ చేతి గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాయిని శ్రీనివాస్, కస్తూరి శ్రీనివాస్, వావిలాల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## గోమాసకు మద్దతుగా బిజెపి ప్రచారం



**ప్రజాపక్షం/పెగడపల్లి:** బిజెపి మోదీ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాలు అభవృద్ధి చెందాయని జగిత్యాల జిల్లా బిజెపి అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యం అన్నారు. పెద్దపల్లి లోక్‌సభ బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌కు మద్దతుగా జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని రాములపల్లి, నామాపూర్, ఎల్లాపూర్ గ్రామాలలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించి ఉపాధి హామీ కూలీలను కలిసి మజ్జిగ వితరణ చేశారు.బిజెపి అభ్యర్థి గోమాసకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.బిజెపి మండల అధ్యక్ష కార్యదర్శులు గంగుల కొమురెల్లి, పల్లె మోహన్ రెడ్డి, రాచర్ల అంజి, కడారి జనార్ధన్, నీలం సంజీవ్, అడప అనిల్, కుంట మురళి, కడారి హన్మాండ్లు, ఎం.మల్లేష కె.శ్రీధర్, నీలం మల్లేష్, లింగయ్య, బొద్దుల సాంకేత్, కట్ల మహేందర్, బాదినవేణి తిరుపతి పాల్గొన్నారు.

## కేశవపట్నంలో ఎమ్మెల్యే భారీ బైక్ ర్యాలీ



**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల పరిధిలోని తాడికల్, వంకాయ గూడెం, మక్త, ముత్తారం, కన్నాపూర్, గద్దపాక, కాచాపూర్, రాజాపూర్, మొలంగూర్, కరీంపేట గ్రామాలలో శుక్రవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నాయకత్వంలో నాయకులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. తాడికల్ గ్రామంలో ప్రారంభమైన బైక్ ర్యాలీ అన్ని గ్రామాలలో ర్యాలీ నిర్వహించి కరీంపేట గ్రామానికి చేరుకున్నారు. కాంగ్రెస్ కరీంనగర్ ఎంపి రాజేందర్ రావుకు మద్దతుగా గ్రామాలలో ఇంటింటికీ తిరిగి ఓటర్లను ఓటు హక్కు వినియోగించుకునే విధంగా చర్యలు చేపట్టాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే సత్యనారాయణ పిలుపునిచ్చారు. మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కమిటీ అధ్యక్షుడు బసవయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్మాముద్దీన్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, బిసి సెల్ మండల అధ్యక్షులు నాంపల్లి తిరుపతి, మల్లారెడ్డిన్నారు.

## కాంగ్రెస్ హయాంలో అన్ని కులాలకు సముచిత స్థానం




**ప్రజాపక్షం/జమ్మికుంట:** కాంగ్రెస్ పార్టీ హయాంలో అన్ని కులాలకు సముచిత స్థానం ఇవ్వడం జరిగిందని, రాజ్యాంగ పరిరక్షణ విషయంలో కాంగ్రెస్ అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందని మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్లో జమ్మికుంట పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య ఆద్వర్యంలో దళిత గిరిజన ప్రజా చైతన్య యాత్ర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంధర్బంగా దళిత గిరిజన ప్రజా చైతన్య యాత్ర సమావేశాన్ని ఏర్పాటు చేశారు.బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి తీరాలని కోరారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది బార్ కౌన్సిలింగ్ మెంబర్ బైరపాక జయాకర్, గూడెం సారంగపాలి, రమేస్, నాగరాజు, దొగ్గల భాస్కర్, డాక్టర్ అశోక్, సొల్లు బాబు, పుష్పలత, ఎర్ర రవీందర్, బిక్షపతి, రామస్వామి, రాచపల్లి రమేష్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే నెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు కూడా ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు నిర్వహించవలసిన విధివిధానాలు శాంతిభద్రతల పరిరక్షణ అంశాలపై జిల్లా పరిధిలోని సెక్టార్ అధికారులు, రూట్ అధికారులు, పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పి ఈ సందర్భంగా ఎస్ పి మాట్లాడారు. జిల్లాలో స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా పోలీస్ అధికారులు, సిబ్బంది రానున్న రెండు రోజులు పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగాలని, శాంతి యుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లాలో 1500 మంది జిల్లా, కేంద్ర పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రూట్ అధికారులు పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ బాక్స్ లకు రక్షణ కల్పించాలని,డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాల వరకు పోలింగ్ ముగిసిన తరువాత కౌంటింగ్ సెంటర్ వరకు ఈవిఎం లు తరలించే వరకు రూట్ మొబైల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని అన్నారు. జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణం లో ఓటు హక్కును వినియోగించుకోవాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి, అదనపు ఎస్పి చంద్రయ్య, డిఎస్పిలు చంద్రశేఖర్ రెడ్డి, నాగేంద్ర చారి మురళీకృష్ణ, సర్వర్, సిఐ లు, ఆర్ఐ లు, ఎస్ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

## కిషన్ సేవా సమితి ఆధ్వర్యంలో అంబలి కార్యక్రమం

**ప్రజాపక్షం/బైంసా:** పట్టణంలోని అక్షయ తృతీయ సందర్భంగా కిషన్ సేవా సమితి ఆధ్వర్యంలో అంబిలి కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ మాట్లాడుతూ వేసవి కాలంలో ఎండలు బగ్గుమంటున్నా సమయంలో చేల్లోకి వెళ్లిన రైతులు,వర్కర్లు ఎండ బారిన పడకుండా అంబళ్లు తాగడం వల్ల ఆరోగ్యానికి మంచిదే వారుపేరుకొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గంగాధర్ కౌన్సిలర్ గాలి రవి,సర్పంచ్,ఉపసర్పంచ్,మెంబర్స్ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్రం సక్కు గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి



**ప్రజాపక్షం/ కాగజ్ నగర్ రూరల్ :** ఆదిలాబాద్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి ఆత్రం సక్కు గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని ఎంఎల్సీ దండె విఠల్ అన్నారు. శనివారం ఎంఎల్సీ సమక్షంలో చింతగూడ, అంకుసాపూర్ యూత్ నాయకులు బిఎస్‌పి నుండి బిఆర్ఎస్‌లో చేరారు. చింతగూడ గ్రామానికి చెందిన అదే శ్రీనివాస్, అంకుసాపూర్ కు చెందిన సోగల వాసుదేవ్, విగ్నేశ్వర్ లు బిఆర్ఎస్ లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ప్రజలకు వీటిపై కార్యకర్తలు వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లెండుగురె శ్యామ్ రావు, మాజీ జడ్‌పిటిసి పిల్లల తిరుపతి, మాజీ కౌన్సిలర్ శరత్ కుమార్, నాయకులు గోపీ, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీని అశీర్వదించండి..



**ప్రజాపక్షం/లోకేశ్వరం:** మండల కేంద్రంతో పాటు పిప్రి. గడ్చంద, రాజుర బామ్ని, కిష్టాపూర్, సేవాలల్ తాండా, లక్ష్మి నగర్ తాండ, నగర్ తాండ గ్రామాలలో ఉపాధి హామీ కూలీల వద్దకు, గ్రామాల ముఖ్య నాయకులు, పాత కొత్త కార్యకర్తలను కలిసి వారి పలు సమస్యలను తెలుసుకుని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణక్క గెలుపు కోసం ప్రచారం చేయడం జరిగిందని ఈ సందర్బంగా కేంద్ర మాజీ మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాల చారి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని రైతు రుణమాఫీ ఆగస్టు 15న చేయడం జరుగుతుందని కాంగ్రెస్ చేస్తున్న మరిన్ని అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యకమంలో మండల అధ్యక్షుడు, సుదర్శన్ రెడ్డి,ఎంపీపీ లలిత భోజన్న, పిఏసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు,వైస్ ఎంపీపీ నారాయణ రెడ్డి,పాల్గొన్నారు.

## ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తామ ఓటు హక్కు ధైర్యంగా, స్వేచ్ఛగా వినియోగించుకునెలా వారిలో నమ్మకం, భరోసా, భద్రత కలిగేలా జిల్లాలో కేంద్ర సాయుధ బలగాలు, జిల్లా పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించడం జరుగుతుందని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా ఎస్పి అన్నారు. ఈ నెల 13వ తేదీన జరుగు పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయాందోళనకు తావు లేకుండా చేయడంలో భాగంగా స్థానిక పోలీసులు, కేంద్ర బలగాలు ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలందరికీ ఎన్నికల పట్ల భద్రత, భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి, డిఎస్పీ లు చద్రశేఖర్ రెడ్డి, నాగేంద్రాచరి, సిఐ లు, ఎస్ఐలు, జిల్లా పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలు ఉన్నాయి.

# లోక్ సభ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత

**ప్రజాపక్షం / జగిత్యాల జిల్లా ప్రతినిధి :** అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే లోక్ సభ ఎన్నికలకు కూడా ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఇతర శాఖల సమన్వయంతో కలిసి పని చేస్తున్నామని జిల్లా ఎస్పి తెలిపారు. తద్వారా జిల్లాలోని ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం కల్పిస్తున్నామని తెలిపారు. శాంతి యుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లాలో 2247 మంది జిల్లా, కేంద్ర పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ,ప్రతి మండలానికి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో ప్రత్యేక పెట్రోలింగ్ పార్టీలు, 97 రూట్ మొబైల్స్, 20 క్విక్ రియాక్షన్ టీమ్స్ ( స్ట్రయికింగ్ ఫోర్స్/ స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్ /, కేంద్ర బలగాలు, ఛత్తీస్ గఢ్ హోమ్ గార్డ్స్800 మంది, సిఐడిపోలీస్, అంతే కాకుండా పోలింగ్ స్టేషన్లో ఎన్‌సిసి/ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ కూడా ఉపయోగిస్తామని అన్నారు.

**జిల్లా లోని పోలింగ్ కేంద్రాల వివరాలు:**

జిల్లాలో మొత్తం పోలింగ్ స్టేషను లు 927, సాధారణ పోలింగ్ స్టేషన్లు 807 , సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 120, జిల్లా వ్యాప్తంగా 8,19,838 మంది ఓటర్లు ఉన్నారని ఇందులో పురుషులు 3,92,257 మంది, మహిళ లు 4,27,546 మంది, ట్రాన్స్ జెండర్స్ 35 మంది ఉన్నారని అన్నారు.

**స్వాధీన పరుచుకున్న వివరాలు :**

ఇప్పటివరకు స్వాధీనపరచుకున్న నగదు 2,21,53,310 / రూపాయలు. అలాగే లిక్కర్ లీటర్ల లో 2769 సుమారుగా అంచనా విలువ 14,43,015/రూపాయలు ఉన్నాయి. ఇతర సామాగ్రి: సుమారుగా అంచన విలువ 67,45,011/ రూపాయలు.

గోల్డ్ :1.506 కిలోలు. సుమారుగా అంచన విలువ 90,00,000/ రూపాయలు. గంజాయి: 15.81 కేజిలు సుమారుగా అంచన విలువ 3,95,000/ రూపాయలు. సీజ్ చేసినా నగదు, లిక్కర్, గంజా గోల్డ్, ఇతర వస్తువుల విలువ మొత్తం విలువ 3,97,36,336/ రూపాయలు. జిల్లాలో ఇప్పటివరకు బైండోవర్ చేయబడిన వ్యక్తులు 612 మంది. గతంలో ఎలక్ట్రోరల్ నేరాలకు పాల్పడ్డ వ్యక్తులను, అందులో సహకరించిన వ్యక్తులను బైండోవర్ చేయడమైనదన్నారు. రౌడీ షీట్ కలిగిన వారిని కూడా ముందస్తుగా బైండోవర్ చేయడం జరిగింది. 246 ఎన్‌బిడబ్ల్యు ఎగ్జిక్యూట్ చేయడం జరిగింది అన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై కఠినంగా ఉన్నామన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన రోజు నుండి ఇప్పటివరకు జిలాల్లో ఎన్నికల నియామావళి ఉల్లంఘన కేసులు 06 నమోదు కావడం జరుగుతుందన్నారు.




**లైసెన్సుడు ఆయుధముల డిపాజిట్:**

ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నియామవళి అనుసారంగా లైసెన్సు కలిగిన ఆయుధములు అన్నియు డిపాజిట్ కొరకు అండర్ సెక్షన్ 144 సిఆర్‌పిసి అనుసరించి నిషేధాజ్ఞలు జారీ చేయడం జరిగింది. జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణం లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పి కోరారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఎల్లాపూర్ ప్రాంతంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ ప్రచారం

**ప్రజాపక్షం/కడెం:** మండలంలోని నచ్చని ఎల్లాపూర్ దట్టమైన అడవి ప్రాంతంలో ఉపాధి హామీ కార్మికుల చెంతకు చేరుకొని వారితో ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని పార్లమెంట్ ఎన్నికలు సమర్థిస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణక్క ను చేతు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కొరారు.కాంగ్రెస్ పార్టీ గెలిచిన అనంతరం ఉపాధి హామీ కార్మికులకు అండగా ఉంటానని బార్ కౌన్సిల్ అసోసియేషన్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు న్యాయవాది అల్లూరి మల్లారెడ్డి అన్నారు.బిజెపి,టిఆర్ఎస్ అబద్ధాలు ప్రజలను మోసం చేసే పార్టీలు వీరిని నమ్మవద్దు కుల మతాలలో చిచ్చుపెట్టి రాజకీయం చేస్తున్నటు వంటి పార్టీలను చిత్తుగా ఓడించాలని అన్నారు.ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ వర్గాల రిజర్వేషన్లు అంశంపై కార్మిక కర్షక విద్యార్థి మేధావులు ఏకతాటి పైకి వచ్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అత్రం సుగుణక్కను చేతు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బాణావత్ గోవింద్ నాయక్ కాంగ్రెస్ పార్టీ కిసాన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వ్యాపారవేత్త సత్యానారాయణ పాల్గొన్నారు.



# కేంద్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే..

**ప్రజాపక్షం/కుంటాల:** కేంద్రంలో రానున్నది రాహుల్ గాంధీ ప్రభుత్వమేనని మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి,అన్నారు.మండలంలోని లింబా(బి) గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ పనులు చేస్తున్నకూలీల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆదిలాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ హయంలోనే నియోజకవర్గంతో పాటు రాష్ట్రం అభివృద్ధి చెందిందని అన్నారు.మా యమాటలతో పదేళ్లు పాలించిన కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చాడని ఆరోపించారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్,బిజెపి పార్టీలకు ఓటుతో తగిన గుణపాఠ చెప్పాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.ఆగస్టు 15లోపు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ జుట్టు ఆశోక్,డిసిసిబి డైరెక్టర్ తూర్పాటి వెంకటేష్,నాయకులు కొత్తపల్లి బుచ్చన్న,భోజరాం పటేల్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీనీ, విమర్శించే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీకి లేదు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** కేటిఆర్ మీరు ఇంద్రకరణ్ రెడ్డికి కష్ట కాలములో పదవి ఇవ్వలేదు,ఇంrకరణ్ రెడ్డి,కొనప్ప బిఎస్‌పి నుంచి వారి సొంత పలుకుబడి పై ఎన్నికయితే వారిని బోట బోటి మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మీ నాయన ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవడానికి మీరు కష్టకాలంలో ఉన్నప్పుడు మీ అవసరం కోసం మీరు మీ పార్టీలోకి తీసుకొని మీ అవసరాలు కోసం ఇంద్రకరణ్ రెడ్డి కి మంత్రి పదవి ఇచ్చారు.తెలంగాణ ఇస్తే మీ పార్టీనీ కాంగ్రెస్ పార్టీలో( విలీనం) కలిపివేస్తాను అని అన్న మీ నాన్న,ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇస్తే కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో ఆఫీస్ బాయ్ గా పనిచేస్తాను అన్న మీ బావ హరీష్ రావు తెలంగాణ ఇస్తే మాకు రాజకీయాలతో పనిలేదు టిఆర్ ఎస్ పార్టీ నే రద్దు చేస్తామన్న మీరు తెలంగాణ ప్రదాత,తల్లి లాంటి సోనియా గాంధీ నే మోసం చేసిన మీకు ఇంద్రకరణ్ రెడ్డి నీ కాంగ్రెస్ పార్టీని విమర్శించే అర్హత లేదు,ఇంద్రకరణ్ రెడ్డి కష్ట కాలములో కేంద్రములో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు నడవడానికి మద్దతు తెలిపిన వ్యక్తి ,కాంగ్రెస్ పార్టీలోకి రావద్దని ఏ కాంగ్రెస్ నాయకులు చెప్పలేదు,ఉద్యమ సమయంలో తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములు అయిన వారికి టికెట్లు ఇవ్వకుండా ఎందరో ఉద్యమకారులతో కోట్లాది రూపాయల ఉబ్బులు పెట్టించి ఎన్నికల సమయంలో డబ్బులు తీసుకొని జోకర్‌లకు,బ్రోకర్లకు,వసూల్ రాజాలకు టికెట్ అమ్ముకొని తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీకి మోసం చేసిన నీకు నీ కుంటుంబానికి ఇంద్రకరణ్ రెడ్డినీ,కాంగ్రెస్ పార్టీనీ విమర్శించే నైతిక హక్కులేదు,కాంగ్రెస్ పార్టీలోకి వచ్చే ప్రతి కార్యకర్తలతో నాయకులతో ప్రజా సేవ చేయించే సత్తా కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉంది.



## అంజన్న స్వాములు అరెస్టు సరికాదుః ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/బైంసాః** బైంసాకు వచ్చిన కేటీఆర్ సభలో నిరసన తెలిపిన హనుమాన్ మాల దారులను, అరెస్టు చేయడం సరికాదని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. శ్రీ రాముని భక్తులైన అంజన్న స్వాములు నిరసన తెలిపితే, వివాదాన్ని పరిష్కరించకుండా కేటీఆర్ రెచ్చగొట్టే విధంగా మాట్లాడారని ఎమ్మెల్యే అన్నారు.హిందువుల ఆరాధ్య దైవం జై శ్రీరామ్ నినాదం పై కేటీఆర్ కొన్ని సభల్లో వివాదస్పద వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఒక వర్గానికి సంబంధించిన దేవతలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఏంటని మండిపడ్డారు. 23 మందిని అరెస్టు చేయడం సరికాదని వారికి అన్ని విధాల అదుకుంటానన్నారు.



## నిర్మల్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్,బిజెపి పోట,పోటీగా ర్యాలీ

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** జిల్లా కేంద్రంలో రాజకీయం మరింత వేడెక్కనుంది.నువ్వా నేనా అనే విధంగా నాయకులు పొట్ట పోటీగా ర్యాలీ నిర్వహిస్తున్నారు.కాంగ్రెస్ చేపట్టిన పది నిమిషాలకే బిజెపి,పార్టీ కూడా భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించింది దీంతో జిల్లా కేంద్రంలో మరింత ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి.పోలీసులు ఎక్కడికి అక్కడ భారీ బందోభస్తులు ఏర్పాటు చేయడంతో ఊపిరిపీల్చుకున్నారు.

## బిజెపి నాయకుడి సస్పెండ్..!

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** సామాజిక మాద్యమాలలో బీజేపి పార్టీకి వ్యతిరేకంగా జిల్లా అధికార ప్రతినిధిగా పని చేసిన ఎల్లారెడ్డిపేటకు చెందిన నేవూరి దేవెందర్‌రెడ్డిని భారతీయ జనతా పార్టీ నుండి సస్పెండ్ చేశారు.శుక్రవారం జిల్లా బీజేపి కార్యాలయం నుండి అద్యక్షులు ప్రతాపరామకృష్ణ విలేకరుల ప్రకటనలో తెలిపారు.సస్పెండ్‌కు గురైన దేవెందర్ రెడ్డి గత 30 సంవత్సరాలుగా పార్టీలో పనిచేశానని,తమకు పార్టీలో గౌరవం దక్కకుండా పోయిందని సోషల్‌మీడియాలో వెల్లడించారు. అంకితభావంతో పనిచేశానని అన్నారు. పార్టీలో పలు మాఫియా నాయకులకు విలువ ఇస్తున్నరని ఆరోపించడం పట్ల రాజకీయవర్గాల్లో చర్చనీయంశంగా మారింది.



## కమలంలోకి మల్లేషంయాదవ్..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లికి చెందిన గొౖరెమల్లేషం యాదవ్ బీజేపి పార్టీలోకి చేరారు.శుక్రవారం ఆయనతో పాటుగా కేశంపల్లి సంజీవ్ కూడ కలిసి కమలం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.కమలం పువ్వు గుర్తుకే ఓటువేయాలని ప్రచారంలో పాల్గొన్నారు.కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్‌ను అత్యధిక మెజారిటి సాధించుకుని గెలిపించుకోవాలన్నారు.కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట బీజేపి మండల ఉపాద్యక్షులు దాసరిగణేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎంపి అభ్యర్థిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం

**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ పట్టణంలోని వివిధ వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎంపీ వెలిచాల రాజేందర్ రావు గెలిపించాలని సిపిఐ సంపూర్ణ మద్దతును తెలుపుతూ సిపిఐ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ కడారి రాములు ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పండుగ పోశమల్లు తదితరులు పాల్గొన్నారు. వేములవాడ రూరల్ మండలం అగ్రహారం గ్రామం లో ఇస్లాం నగర్ లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి కడారి రాములు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడే విధంగా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని, బిజెపి టిఆర్ఎస్ పార్టీలు చేసే మోసపు ప్రచారాన్ని నమ్మవద్దని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

